
19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 23 అక్టోబరు 2025 | పేజీలు 8





## లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

# రాష్ట్రాభివృద్ధిలో మరో మైలురాయి

**ఆక్వా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం**

**పెట్టుబడుల వర్షం కురిపించే లక్ష్యంలో లోకేష్ పర్యటన**

సూర్యప్రతినిధి, ఒంగోలు

గత నాలుగు రోజులుగా ఆస్ట్రేలియాలో వివిధ భాగస్వామ్య ఒప్పందాలను చేసుకొని విజయవంతంగా విదేశీ పర్యటనను పూర్తి చేసుకున్న రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌బాబుకు ఉమ్మడి ప్రకాశం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, ముఖ్య నేతలు అభినందనలు తెలిపారు. ఏపికి పారిశ్రామిక పెట్టుబడులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, నగరాల అభివృద్ధికి భాగస్వామ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో నైపుణ్యాభివృద్ధి ఉద్యోగ, శిక్షణ పారిశ్రామిక అకాడమిక్ సహకార వ్యవస్థలో పెట్టుబడుల ను ఆకర్షించేందుకు ఈ విదేశీ పర్యటన దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 2.4 రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంగా ఏపిలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తుందని లోకేష్ ప్రకటించారన్నారు. సిడ్నీలో నిర్వహించిన సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో లోకేష్ పెట్టుబడిదారులను కోరడం జరిగిందన్నారు. ఏపిలో ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు అమెరికా ఆంక్షలు నుంచి తట్టుకొని ఆహ్వానం నిలబెట్టేందుకు ఏపి సీఫుడ్ పరిశ్రమకు ఆస్ట్రేలియా అండగా ఉండే విధంగా ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రేటర్ సిడ్నీలో ప్రధాన నగరాల అభివృద్ధికి పలు ఒప్పందాలు జరిగాయని వివరించారు.

## పర్చూరు నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ

- సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ
- మిగిలిన నల్లబర్లీ కొనుగోలుకు వినతి
- నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కృషి పట్ల ఎమ్మెల్యేకు సీఎం అభినందనలు
- సానుకూలంగా స్పందించిన సీఎం

సూర్యప్రతినిధి, ఒంగోలు

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. పర్చూ రు నియోజకవర్గ అభివృద్ధికి సంబం ధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో ప్రజలు, రైతుల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు పట్ల సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతిపాదనలను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దేశ చరిత్రలో ఎక్కడా ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు, ఆ మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం**

రాష్ట్రంలో ప్రతి రైతు పంటకు గ్యారంటీ లభించేలా సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బర్లీ పొగాకు రైతులు ఇబ్బందుల సమయంలో ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించడం రైతు కుటుంబాలకు ఊరటనిచ్చిన కూటమి ప్రభుత్వం

మిగతా 6లో



## పార్టీ విధేయునికి పట్టం

- టిడిపి సీనియర్ నాయకులు మండవ జయంతిబాబుకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి
- పొగాకు ఉత్పత్తిదారుల సమైఖ్య రాష్ట్ర చైర్మన్‌గా జయంతిబాబు నియామకం
- ఉత్తర్వులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- మద్దిపాడు మండల టిడిపి క్యాడర్‌లో హర్షాతిరేకాలు
- జయంతిబాబుకు అభినందనలు వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ జయంతి బాబుకు కూటమి పాలనలో అరుదైన గౌరవం లభించింది. పొగాకు ఉత్పత్తిదారుల సమైఖ్య రాష్ట్ర చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ పదవీకాలం రెండేళ్లు ఉంటుంది. కూటమి పాలనలో జయంతిబాబుకు రాష్ట్రస్థాయి పదవి రావడంపై మండల టిడిపి క్యాడర్‌లో హర్షం

మిగతా 6లో





# ముంపు ప్రాంతాలకు ఊరట

- ఎమ్మెల్యే జనార్ధన్ ముందు చూపుతోనే నగరానికి తప్పిన ముప్పు
- పోతురాజుకాలువలో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్‌కు ఆదేశాలు
- ఇందుకు రూ.1.40 కోట్లతో సమస్యాత్మక ప్రదేశాల్లో కార్పొరేషన్ అధికారుల చర్యలు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎమ్మెల్యే జనార్ధన్
- పదికి పైగా కాలువలు అనుసంధానంతో ఉపశమనం
- ప్రస్తుత కుండపోత వర్షాలకు సాఫీగా వెళ్తున్న వర్షం నీరు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నాలుగు రోజులు ఓ మోస్తారు వర్షాలు కురిస్తే నగరమంతా గజగజ వణికిపోయేది. పోతు రాజుకాలువ పొంగి సమీప కాలనీలు నీట మునిగేవి. లోతట్టు ప్రాంతాల ప్రజలను కాపాడేందుకు అధికారులు ఉరుకులు, పరుగులు పట్టాల్సివచ్చేది. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు కాలనీల ప్రజలను తరలించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులలో కొంత మార్పు కనిపిస్తోంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు నగరంలో ముంపునకు గురయ్యే కాలనీల సంఖ్య తగ్గిందనే చెప్పాలి. వరుసగా నాలుగైదు రోజులుగా నగరంలో కుండపోతగా వర్షం కురుస్తోంది. అయినా పోతురాజు కాలువతో పాటు ఇటు నగరంలో ఉన్న ప్రధాన

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఫోక్సో చట్టంతో అకృత్యాలకు అడ్డుకట్ట

నగరం, మేజర్‌న్యూస్: ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకునేందుకు ఫోక్సో చట్టాన్ని రూపొందించారని, వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించి వారికి ముప్పు వాటిల్లేలా చేస్తే ఈ చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తుందని రేపల్లె సబ్ డివిజన్ శక్తి టీం ఇన్‌చార్జి, స్థానిక ఎస్ఐ బండ్ల భార్గవ్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్, ఫోక్సో చట్టాలు, మోటార్ వెహికల్ యాక్ట్, గంజాయి నిర్మూలన అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ లైంగిక వేధింపులు, బెదిరింపులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎస్ఐ నస్రీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రేపల్లె సబ్ డివిజన్ శక్తి యాప్ టీం, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పరికరాలతో ఎన్నో ఉపయోగాలు

నగరం, మేజర్‌న్యూస్: గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా మండల పరిధిలోని చినమట్లపూడి, పెదమట్లపూడి గ్రామాల రైతులను బుధవారం బాపట్లలోని అఖిల భారత సమన్వయ కోత అనంతరం సాంకేతిక పరిజ్ఞాన కేంద్రంలోని వివిధ పరికరాలను పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు డాక్టర్ ఎల్. ఏడుకొండలు, డాక్టర్ వి. వాసుదేవరావులు పరిచయం చేశారు. వరి కోత అనంతరం ఉపయోగించే పరికరాలైన మినీ రైస్ మిల్, వరి పిండి మిషన్, మినుములు గుళ్ళు తీసే మిషన్, దాల్ మిల్, వేరుశనగ ఆయిల్ తీసే మిషన్ వాటి ఉపయోగాలు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి, నిజాంపట్నం మండల వ్యవసా యాధికారి సిహెచ్. విజయరాజు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణలో మితికేల గురవయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ వైసీపీ అధిష్ఠానం పిలుపుమేరకు బుధవారం మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లె గ్రామంలో జిల్లావైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేలగురవయ్య అధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు కరపత్రాలు అందజేసి కూటమి ప్రభుత్వం పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రతిఒక్కరు ఖండించాలని అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి గత వైసిపి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలకు పేర్లుమార్చి అమలుచేస్తున్నారని ప్రజలకు ఉపయోగపడే పరిపాలన అందించాలని మెడికల్ కాలేజీల ప్రైవేటుపరం ఆలోచన విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మితికేల గురవయ్య, ఎంపిటిసి ప్రభావతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వాయుగుండం ప్రభావం దృష్ట్య అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వాయుగుండం ప్రభావం కారణంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా మండలంలో ని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దారు ఎం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన లోతెలియజేశారు.వాయుగుండం ప్రభావం కారణంగా జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయని ఈ ప్రభావంతో కాలువలు,వాగులు పొంగే ప్రమాదం ఉందని,ప్రజలు ఇందుమూలంగా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## రక్తదానం సమాజ సేవే: ఆర్డీఓ గ్లోరియా





కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రముఖ సమాజ సేవకులు మోపర్తి జాన్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం విజయవంతమైంది . కర్లపాలెంలోని కేర్ క్యాంపస్ నందు బుధవారం 200 మంది యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. నీడ్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ రక్త దాన శిబిరాన్ని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, కర్లపాలెం, బాపట్ల తహసిల్దార్లు షాకీర్ పాషా, సలీమా ప్రారంభించగా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ రక్తదాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఆర్డిఓ గ్లోరియా మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమాజ సేవకులు మోపర్తి జాన్ ను అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు జరగడం అభినందనీయం అన్నారు. డిఎంహెచ్ ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభిస్తుంద న్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. సమాజ సేవకులు మోపర్తి జాన్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిస్సి జోసఫ్, మిషన్స్ డైరెక్టర్ స్టీవ్ కాలిన్స్, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పూర్ణచంద్ర ,సాంబశివ రెడ్డి , బ్యూలా లివింగ్ స్టన్ , ల్యాబ్ టెక్నీషియన్ బుజ్జిబాబు, అంటరాని నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక , దళిత నాయకులు పరమానంద కుమార్, ఆర్మీ విజయ్, కర్లపాలెం మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, అజీమ్ ఖాన్, టిడిపి నాయకులు పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ మెంబర్స్ ప్రమాణ స్వీకారం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామంలోని బస్టాండ్ ప్రక్కన ఉన్న వ్యవసాయ ప్రాథమిక పరపతి సహకార సంఘం కార్యాలయంలో ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ మెంబర్స్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల వివరాలు, చైర్మన్ మిండా శివ పార్వతి కిషోర్, మెంబర్ ఇనుముల శ్రీనివాసరావు, మెంబర్ మర్రిపూడి సామ్యూల్ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అఫ్జల్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు షేక్ దాదా, బిజెపి నాయకులు సాయి బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కనుమూరి సాంబమూర్తి రాజు, మండల సెక్రటరీ లక్కంరాజు వెంకటపతి రాజు, నిజాం మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శక్తి యాప్ రక్షణ కవచం: ఎస్సై



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: శక్తి యాప్ మహిళల రక్షణకు కవచంలాగా నిలుస్తుందని వేమూరు ఎస్ఐ జి. శ్రీనివాసరావు తెలియజేశారు.బుధవారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు శక్తి యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు శక్తి యాప్ పై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు తమ వద్ద ఉన్న మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నట్లయితే తన వెంట ఒక కుటుంబ సభ్యుడు తోడు ఉన్నట్లు అవుతుందన్నారు. పాఠశాలకు కళాశాలకు వెళ్లే బాలికలపై అనుచిత వ్యాఖ్యలు చేసి భంగం కలిగే రీతిలో ప్రవర్తించినట్లయితే తమ ఫోన్ లో ఉన్న శక్తి యాప్ ను బటన్ నొక్కుతుండగా పోలీసులు వెంటనే స్పందించి వారికి అండగా నిలుస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె బదరీ నారాయణ,ఉపాధ్యాయులు భాగ్యమ్మ, మధుమయి, నరసింహారావు, వెంకట్రామయ్య, ప్రకాష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్ శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో భారీ వర్షాల నేప థ్యంలో ఉలవపాడు మండల ప్రజల్లో అప్రమత్తం చేయడానికి తహశీల్దార్ టి.శ్రీనివాసులు బుధవారం వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న బద్దిపూడిలోని ఉప్పుటేరు వద్దకు వెళ్లారు. ఉప్పుటేరు చప్టాపై రాకపోకలకు నిషేధిస్తూ తీసుకున్న చర్యలను పరిశీలించారు. అంతేకాక వర్షాలకు పూర్తిగా నిండిన చాగొల్లు చెరువును ఆయన చూశారు. అలాగే కరేడు, చాకిచర్ల, పెద్దపట్టపుపాలెం, రామాయపట్నం గ్రామపంచాయతీలోని సముద్ర ప్రాంత ఆవాసాలను ఆయన పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.



## ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి: ఎస్సై

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని చందోలు గ్రామంలో ఎస్సై శివకుమార్ బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ రామయ్యమరియుసిబ్బంది ఉన్నారు.




## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి నాయకులు ఖాసింవలి అన్నారు. ఏపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధం మేరకు సమ్మె పిలుపులో భాగంగా దశలవారి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా బుధవారం కనిగిరి మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు ఖాసింవలి, ఖాదర్ వలి మాట్లాడుతూ అప్కాస్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. నిత్యావసర వస్తువుల రేట్లకనుగునంగా కనీసం వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో నవంబర్ 3 నుండి సమ్మె తప్పదని స్పష్టం చేశారు. మునిసిపల్ యూనియన్ నాయకుడు నాసర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్‌గా విభజించాలన్నారు. మునిసిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధ్యక్ష కార్యదర్శులు కోటయ్య, అశోక్, కిరణ్, శేషయ్య, మస్తాన్ వలి, సాల్మన్, తాజుద్దీన్, మధు, ఐజక్, మస్తాన్, వాసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బాపట్ల మేజర్‌న్యూస్: పవిత్రకార్తీక మాసం సందర్భంగా కార్తీక సోమవారం బాపట్ల డిపో నుండి 5 పంచరామాలు అయినటువంటి సామర్లకోట, దాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలో ఉన్న శైవ క్షేత్రాలు దర్శనార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. కార్తీక ఆదివారాలు అయినటువంటి అక్టోబర్ 26 నవంబర్ 2, 9, 16వ తేదీలలో బాపట్ల నుండి సూపర్ లగ్జరీ బస్సులు రాత్రి 8 గంటలకు బయలుదేరి సోమవారం రోజున ఐదు పంచరామ శివాలయాలు దర్శనం చేసుకుని తిరిగి అదే సోమవారం రాత్రికి బాపట్ల చేరుకుంటాయని తెలిపారు. చార్జీ పెద్దలకు రూ.1380లు పిల్లలకు రూ.1020లు 35 మంది భక్తులు గ్రూపుగా ఉన్న ఎడల ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడును ఆన్లైన్లో సీట్స్ ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చును అని తెలిపారు. శివ భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా డిపో మేనేజర్ కోరారు.

# భారీ వర్షాలతో చెరువులకు నీరు

### బుధవారానికి 64.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో సాగునీటి చెరువులకు దండిగా నీరు చేరుతున్నాయి. మండలంలో 3 రోజులుగా ముసురు పట్టి వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఉదయానికి 64.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి దశలు దశలుగా వర్షం కురుస్తూనే ఉంది. ఏరులు వాగుల్లో నీరు ప్రవహిస్తుంది. ఎలికేరుకు వర్షపు నీరు రావడంతో చాగొల్లు పెద్దచెరువు ఇప్పటికే పూర్తిగా నిండింది. మన్నేరుకు వరదనీరు రావడంతో కరేడు చెరువుకు రెండు రోజులుగా నీరు ప్రవహిస్తుంది. కరేడు చెరువుతోపాటు చాకిచర్ల లోని గోకుల చెరువు, పెద్దపట్టపుపాలెంలోని జమ్ముల చెరువుకు నీరు వస్తుంది. దిగువ ఉప్పుటేరు ఆనకట్ట కింద ఉన్న బద్దిపూడి, భీమవరం చెరువులకు నీరు వస్తుంది. ఉప్పుటేరుకు దండిగా వరద నీరు రావడంతో బద్దిపూడి వద్ద మన్నేరులో కలుస్తుంది. మాచవరం బద్దిపూడి మధ్య ఉన్న



ఉప్పుటేరు ఆనకట్టపై నీరు పొంగి పొర్లి మన్నేరులోకి వస్తున్నాయి. బద్దిపూడి మాచవరం మధ్య ఉన్న ఉప్పుటేరు చెక్ డ్యామ్‌పై ప్రజల రాకపోకలను నిషేధించారు. మండలంలోని కృష్ణాపురం చెరువు, రాజుపాలెం చెరువు, సుబ్బరాయుడు సత్రం సీతమ్మ చెరువు రామాయపట్నం చెరువులకు కూడా కొంత నీరు చేరింది.

## రామచంద్రయాదవ్ రాకతో కదిలిన ప్రభుత్వం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: దారకానిపాడులో కాపు కులానికి చెందిన లక్ష్మీనాయుడు హత్య జరిగి ఇరవై రోజులైనా స్పందించని కూటమి ప్రభుత్వం రామచంద్ర యాదవ్ రాకతో హుటాహుటిన దారకానిపాడుకు వచ్చారని 139 బిసి కులాల జెఏసీ రాష్ట్రచైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం తెలిపారు. హత్యతో చలించిపోయిన రామచంద్ర యాదవ్ లక్ష్మీనాయుడు కుటుంబాన్ని పరామర్శించి రెండు లక్షల రూపాయలు సహాయాన్ని ప్రకటించడంతో ఆ గ్రామ ప్రజల తోపాటు రాష్ట్రప్రజల్లో మంచి స్పందన వచ్చి కూటమి ప్రభుత్వం కదలి వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజల సమస్యలపై స్పందించడంలో విఫలం అవుతూనే ఉందని రామచంద్ర యాదవ్ స్పందిస్తే తప్ప స్పందించని దుస్థితిలోకి కూటమి ప్రభుత్వం కూరుకునిపోయిందని తెలిపారు. కూటమిలో చేరి కాపుల ఓట్లతో గద్దెనెక్కిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించలేదని లక్ష్మీనాయుడు కుటుంబాన్ని రామచంద్రయాదవ్ పరామర్శించడం హర్షణీయమన్నారు. కులాలకతీతంగా రాష్ట్ర ప్రజల సమస్యలపై స్పందిస్తున్న రామచంద్ర యాదవ్‌కు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపిడివో సత్యం





కొమరోలు, మేజర్‌న్యూస్: ఎడ తెరిపిలేని వర్షాల కారణంగా ఏదైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎస్.సత్యం బుధవారం వర్షపు నీరు రోడ్డుమీదికి చేరిన ప్రాంతాలను పరిశీలించిన సందర్భంగా తెలియజేశారు. రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా అక్కడక్కడ ఆయా గ్రామ పంచాయతీలలో డ్రైనేజీలు లేని కారణంగా రోడ్లపైకి వర్షపునీరు చేరడంతో అప్రమత్తమైన ఎంపీడీవో ఎస్.సత్యం డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావుతో కలిసి పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసి ఆయా ప్రాంతాలకు వెళ్లి రోడ్డు మీద వర్షపు నీరు లేకుండా సైడు కాలువలో వెళ్లే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రధానంగా కొమరోలు గ్రామ పంచాయతీలో ఆంజనేయ దేవాలయం నుండి చెక్‌పోస్ట్ వరకు ఎటువంటి డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరంతా గోపానిపల్లికి వెళ్లే రోడ్డుకు చేరడంతో స్థానిక సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ పంచాయతీ వర్కర్లతో సైడు కాలువలలోకి నీరు వెళ్ళటానికి అక్కడే నిలబడి పనులు చేయించడం జరిగింది. అలాగే దద్దవాడ గ్రామపంచాయతీ అక్కపల్లె గ్రామంలో ఇళ్ల నడుమ రోడ్డు మీద భారీగా వర్షపు నీరు చేరి ఉందని పైఅధికారులకు తెలియజేసిన వెంటనే అప్రమిత్తమైన ఎంపీడీవో స్థానిక పంచాయతీ కార్యదర్శితో కలిసి అక్కడికి వెళ్లి జెసిబి ద్వారా రోడ్డుకి ఇరువైపులా కాలువను ఏర్పాటు చేసి బ్లీచింగ్ చల్లించి పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అంతా హెడ్ క్వార్టర్‌లో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, ఓహెచ్ఎస్ఆర్లు, గ్రామంలోని పాడుబడ్డ పడటానికి సిద్ధంగా ఉన్న మట్టి మిద్దెలు అన్నింటినీ పరిశీలించి, అక్కడ ఎవరైనా నివాసం ఉంటుంటే వారిని అక్కడ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించడం, వారికి తగిన జాగ్రత్తలు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఒకవేళ రాత్రి సమయంలో భారీ వర్షం కురిసి ఎక్కడైనా వాగులు కాలువలు ఉధృతంగా ప్రవహించే గ్రామాలలో, అక్కడి ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ, స్థానిక సిబ్బందిని అప్రమత్తంగా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారంపై అధికారులకు తెలియజేయాలని సూచించారు. కొమరోలు గ్రేడ్ వన్ కార్యదర్శి బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు భోజనం ఏర్పాటు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఉదయం కాశినాయనకు అభిషేకం చేసి పూలమాలతో అలంకరించారు. పూజలో భక్తులకు రెడ్డి రాంభూపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి తండ్రి రెడ్డి రామాంజనేయరెడ్డి తల్లి రమాదేవిలు పేదల కోసం భోజనం ఏర్పాటు చేశారు. ప్రతి బుధవారం పేదల కోసం అన్న వితరణ చేయాలనే సంకల్పంతోటి పది నెలలు దాటి 11వ నెలలో అడుగుపెట్టి దిగ్విజయంగా భోజనం ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం కమిటీ మెంబర్స్ పాలుగుల్ల కాశిరెడ్డి, వడ్డీ వీరారెడ్డి, ఆర్మీ లింగారెడ్డి, నర్సమ్మలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీకొట్టు నారాయణమ్మ, చిన్నపాటి దుకాణం యజమాని లక్ష్మీదేవి, కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో డాక్టర్ మద్దాళికి డాక్టర్ అబ్దుల్ కలాం జాతీయ అవార్డు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ మరియు అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు. డాక్టర్ మద్దాళి మాధవరావుకి హైదరాబాదులో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీలో శిఖరం ఆర్ట్స్ థియేటర్ నిర్వాహకుడు కృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును డాక్టర్ మద్దాళి మాధవరావుకు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్, అడిషనల్ డీసీపీ టీ. రాందాస్, డైరెక్టర్, కథాకళి క్షేత్రం పి. అంజుబాబు, నాటక రంగం కళాకారుడు డి.నాగేందర్, కళాబంధు వి.వెంకట్రావు, యువ కళావాహిని అధ్యక్షులు ఎల్.లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డుతో పాటుగా, శాలువా, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు.



## ఫ్రెషర్స్ వేడుకలో క్రిష్ణకిశోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్:పట్టణంలోని ఎంబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సాయి చైతన్య డిగ్రీ కాలేజ్‌లో 2025-2026 ఫ్రెషర్స్ బ్యాచ్‌కి స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ పార్టీకి సాయి చైతన్య డిగ్రీ కాలేజ్ అధినేత గోపవరం రంగస్వామిరెడ్డి ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఒక ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని భవిష్యత్తు ఎలా మెరుగుపరుచుకోవాలని వారిని ఉత్తేజాన్ని పెంపొందించేలా ప్రోత్సహించారు. అనంతరం కాలేజ్ యాజమాన్యం క్రిష్ణకిశోర్‌రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## శివం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పేదోడి ఇంట పెళ్లి వేడుక వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఓ పేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం శివం ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేసింది. చీమకుర్తి మండల పరిధిలోని ఆర్ ఎల్ పురం పంచాయితీలో రామతీర్థం క్యాంప్ కాలనీలో నివసిస్తున్న కోట బుజ్జి ఏసమ్మ దంపతుల కుమార్తెకు వివాహం నిర్ణయించారు. రోజువారి కూలి పనులు చేసుకునే బుజ్జి తమ కుమార్తె పెళ్లికి ఖర్చుల నిమిత్తం సాయం అందించమని శివం ఫౌండేషన్‌ను సహాయం కోరాడు. శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి పెళ్లిఖర్చుల నిమిత్తం రూ. 20వేల ఆర్థిక సహాయం నూతన దుస్తులు అందించి ఆ పేద కుటుంబానికి అండగా నిలిచారు. కార్యక్రమంలో ఆర్.ఎల్.పురం గ్రామ తెలుగు టిడిపి అధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు, నాగరాజు తిరుమల సుధీర్ పవన్‌వెంకటేష్, కాశయ్య, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## 24న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో ఈనెల 24న దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. అందులో భాగంగా బుధవారం నుండి పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. శ్రీ పోతురాజు స్వామి సహిత శ్రీ వీరలంకమ్మతల్లి శిఖర కలశ ప్రతిష్ట మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కడప జిల్లా బద్వేల్ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ ఒరుగంటి సీతారామశర్మ దుర్భాకుల నగేష్‌శర్మ శిష్య బృందం పూజలు నిర్వహించారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## భైరవకోనలో జలపాతం పరవళ్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలపాతం వద్ద నీరు ఉదృతంగా ప్రవహిస్తూ జలపరవళ్ళు కనువిందు చేస్తున్నాయి. రెండు ఎత్తయిన కొండలమధ్య నయాగరా జలపాతం తలపించేలా జలధారలు ఉదృత పరవళ్లు జలసందడి నెలకొన్నది. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, సిబ్బంది భక్తులు పర్యాటకులు భైరవకోన జలపాతం వద్ద నీటిప్రవాహం ఉధృతంగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్నట్లు సందర్శనకు రాకుండా ఉండాలని భక్తులు పర్యాటకులు సహకరించాలని సూచించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ రాజాబాబు







సింగరాయకొండ, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండటంతో పాటు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ ప్రకాశం జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మండలంలోని తీర ప్రాంత గ్రామమైన ఊళ్ళ పాలెంలో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వం యంత్రాంగం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు మత్స్యకారులను అప్రమత్తం చేయడం జరిగింది. మొదటిగా జిల్లా కలెక్టర్, సింగరాయకొండ మండల తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి భారీ వర్షాల నేపథ్యంలో చేపడుతున్న ముందస్తు జాగ్రత్తలు, చర్యలు పై సమీక్షించి మండల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం సింగరాయకొండ మండలం, ఊళ్ళపాలెం పల్లెపాలెం గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులతో మాట్లాడటం జరిగింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని జిల్లా కలెక్టర్, మత్స్యకారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఊళ్ళపాలెం గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అత్యవసర వైద్య సేవలకు సంబంధించి మందులు ఉన్నాయా లేవా అని పరిశీలించి, అవసరమైన అత్యవసర మందులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం పరిసరాలు శుభ్రంగా లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సాయంత్రం నాటికి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అవసరమైతే పునరావాస కేంద్రంగా ఏ.ర్పాటు చేయుటకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో కళావతి, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డిపిఓ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, డ్రామా పిడి జోసఫ్ కుమార్, మండల తాసిల్దార్ రాజేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల వైద్య ఖర్చులకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్



కనిగిరి, మేజర్‌న్యూస్: పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చేసిన ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత ఆసరాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గంలోని 100 మంది లబ్ధిదారులకు రూ.55,92,693లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసిం హారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎటువంటి ఆర్థిక ఇబ్బ ందులు లేకుండా ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. పేద ప్రజలు సొంత నగదుతో వైద్యం పొంది తమ కార్యాలయంలో ధరకాస్తు చేసుకున్న వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకరావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, టీడీపి నాయకులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, బాలు ఓబులు రెడ్డి, నరసింగు సాంబశివరావు, నీరుకట్టు రసూల్ తదితరులు ఉన్నారు.

## నూతన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని 14వ వార్డు కారుమూరి హనుమంతురావు కాలనీ లో లో ఓల్టేజి కారణంగా అమర్చిన నూతన ట్రాన్స్ఫార్మర్ ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## డ్రైనేజీకి ఎమ్మెల్యే శంకుస్థాపన

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణం 34 వ వార్డు శ్రీ కృష్ణ దేవాలయం దగ్గర నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో నినందనవనం పంచాయతీలో కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి అధ్యక్షతన నందనవనం పంచాయితీకి చెందిన మర్రి శ్రీనివాసులు రూ.25424లు, కొదమల జాన్ రూ. 25,800లు, షేక్ నాసిర్ రూ.51300లు సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చీకటి వెంకట సుబ్బయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి నారాయణ, బూత్ ఇంచార్జి పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీనివా సులు, కొదమల కృపయ్య, సూరిశెట్టి శివ, గిద్ద గరటయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అందరు కలిసి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు.



## సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని ఎనికపాడు గ్రామంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో పదిమంది బాధితులకు రూ.3, 24,570లు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పంపిణీ చేశారు. తదుపరి గ్రామంలో నల్లూరి రవణమ్మ సంస్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయకుమార్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎనికపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నల్లూరి వెంకట్రావు, టిడిపి నాయకులు ముండ్లమూరి ప్రసాదు, పుట్టా సాంబశివరావు, నల్లూరి గోపి, వలేటి తిరుపతి స్వామి, మన్నం రామకృష్ణ, వెంకట్రావు, రవితేజ పాల్గొన్నారు.



## ఉరుసు వేడుకల్లో ..

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్ల మాన్యంలో గల మసీదు నందు జరిగిన 50వ గందో త్సవ (ఉరుసు) వేడుకల్లో సంతనూ తలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కొల్లా మహేష్, రాష్ట్ర టిడిపి మహిళా సంఘం నాయకురాలు ఆరికట్ల సుమతి, టిడిపి నేతలు షేక్ నన్నేసా, అమానుల్లా, కాలేశా, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

## ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతర శ్రద్ధ చూపుతూ, శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గ్రామీణ జలవనరుల శాఖ (ఆర్డబ్ల్యూఎస్) డిపార్ట్మెంట్ డిఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని తాగునీటి సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై విపులంగా సమీక్షించారు. గతంలో జల జీవన్ మిషన్ (జేజేయమ్) ద్వారా మంజూరైన కొన్ని వర్కులు రద్దు చేయబడిన విషయాన్ని ప్రస్తావించి, అవి తిరిగి మంజూరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే గురుకుల పాఠశాలల్లో బాత్రూములు, లాట్రిన్లు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాల్లో తరచుగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు సమర్థ వంతంగా చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ (డిఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# సబ్సిడీపై కిసాన్ డ్రోన్లు పంపిణీ

## రైతులకు అందజేసిన ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదుముడి గ్రామంలో సంతనూతలపాడు నియోజకవర్గస్థాయిలో జరిగిన వ్యవసాయ శాఖ వారు రైతులకు 80శాతం రాయితీపై కిసాన్ డ్రోన్‌లు పంపిణి కార్యక్రమంలో బుధవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్‌కుమార్ పాల్గొని రైతులకు సబ్సిడీపై డ్రోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు డ్రోన్ల సహకారంతో పంట పొలాలకు సులభతరముగా మందులు పిచికారి చేసుకోవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయం సులభతరం చేసేందుకు రైతులపై ఎక్కువ భారం పడకుండా ఎప్పటికప్పుడు టెక్నాలజీతో కూడిన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ.డి. రమేష్, మండల వ్యవసాయ అధికారి పోతినేని వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, సొసైటీ చైర్మన్ కొండ్రగుంట విజయలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు కుర్ర వీరాంజనేయులు, క్లస్టర్ ఇంచార్జి ముద్దన రవి, కో క్లస్టర్ లంబు నాగేశ్వరరావు, పార్లమెంట్ ఎస్.టి సెల్‌అధ్యక్షులు శ్రీనివాసరావు, బాచిన నాగేశ్వరరావు, కనగాల శ్రీనివాసరావు, కొమ్మినేని రమేష్, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, ఏ.ఎం సి.డైరెక్టర్ పైడి నాగేశ్వరరావు, భాస్కర్‌రావు,నన్నూరి శ్రీనివాసరావు, స్వర్ణ కిషోర్,బిమినేనిస్వామి పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉండాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉండాలని, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దర్శి నియోజకవర్గ ప్రజలకు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తాయన్న తుఫాన్ వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఆమె కోరారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా పిల్లలను, పశువులు కాపులను, రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ తీగల వద్ద ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నదులు దర్శి ప్రాంతంలో అనేకం ఉన్నాయని వాటి ప్రాంతాలలో పశువులు కాపరులు వెళ్ళవద్దని ఆమె సూచించారు. అదేవిధంగా సరదాగా కూడా పిల్లలను చెరువులు వైపు పంపకూడదని హితవు పలికారు. గతంలో జరిగిన చేదు అనుభవాల రీత్యా అనేకమంది చిన్నారులు చెరువుల ప్రమాదాలకు గురయ్యారని అని గుర్తు చేశారు. అందుకే అలాంటి ప్రమాదాలు తిరిగి చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మార్వో కార్యా లయాలలో ఎమర్జెన్సీ సెంటర్లు కూడా ఏర్పాటు చేశారని ఏదైనా సహాయం కావాలంటే రెవెన్యూ కార్యాలయాలలో సిబ్బందికి తెలియజేయాలన్నారు.

# వర్షపునీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు

## మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి

### లోతట్టు ప్రాంతాలలో పరిశీలన





ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా నగరంలోని వివిధ కాలనీలలో చేరుతున్న వర్షపు నీరు కాల్వల ద్వారా సాఫీగా పారేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. లోతట్టు ప్రాంతాలుగా ఉన్న మదర్ థెరిస్సాకాలనీ, నేతాజీ కాలనీ, నెహ్రూకాలనీలలో బుధవారం వారు పర్యటించారు. ఆయా కాలనీలలో చేరిన వర్షపునీరు బయటకు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. మదర్ థెరిస్సా కాలనీలో నల్లకాలువ చివర ఆక్రమించి పలు ఇళ్లు నిర్మించడంతో కాలనీలోకి వచ్చిన నీరు నల్లకాలువ ద్వారా బయటకు వెళ్లేందుకు ఆటంకం ఏర్పడింది. దీంతో ఒంగోలు తహసిల్దార్‌తో మాట్లాడి కాలువ చివర ఉన్న కొన్ని ఆక్రమిత ఇళ్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్, ఒంగోలు కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన టిడిపి శ్రేణులు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరాట్ నగర్ ప్రాంతంలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు నవంబర్ 3న జరగనున్న సహస్ర కలశ మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేక మహోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యే ముక్కు

ఉగ్ర నరసింహారెడ్డిని టిడిపి పట్టణ కార్యదర్శి నొస్సం నాగేంద్రాచారి, మండల టిడిపి బిసి సెల్ నాయకులు ముండ్లమూరి దొరసానయ్య చారి, టిడిపి కార్యకర్తలతో కలిసి కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోస్సం సుఖేశ్ చార్యులు, విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

# కొత్తపేట పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల సహాయ అధికారి రాజేష్ - 100 మందికి పైగా సిబ్బందితో ఎన్నికల నిర్వహణ

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి - విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడి



చీరాల మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తపేట పంచాయతీలో జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల సహాయక అధికారి ఎం రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ పై ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఈనెల 23వ తారీకు నుండి 25వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు 3 రోజులపాటు నామినేషన్లను అభ్యర్థుల నుండి స్వీకరించడం జరుగుతుందన్నారు. అలాగే 26వ తేదీన స్క్రూటినిను ఉదయం 8నుండి సాయంత్రం 5వరకు జరుగుతుందని, అదే విదంగా అపిల్‌కు 27న సాయంత్రం 5 వరకు జరుగుతుంది అన్నారు.కాగా 28వ తేదీన అప్పిల్ డిస్పొజ్ చేయటం జరుగుతుంది.ఈ నేపథ్యంలో 29వ తేదీన 3గంటల వరకు విత్ డ్రాలు జరుగుతాయని తిరిగి అదే రోజున సర్పంచ్, వార్డు మెంబెర్ అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ పబ్లిష్ చేయటం జరుగుతుందన్నారు. ఇక నవంబర్ 3వ తారీకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహనం 1 గంట వరకు పోలింగ్‌ను పూర్తిగా కట్టుదిట్టమైన శాంతి భద్రతలతో ఏర్పాటు చేయటం జరుగుతుంది అన్నారు. తిరిగి అదే రోజు మధ్యాహ్నాం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి పూర్తి అయిన అయినా వెంటనే ఫలితాలు వెల్లడి చేస్తాం అన్నారు. ఆ వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా జరుగుతుంది అన్నారు.ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఓ గా ఎవి సుబ్బారావును, ఎఆర్ఓగా డి నారాయణను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తం ఎన్నికలు 1 సర్పంచ్, 16వార్డు మెంబెర్‌లకు ఈ ఎన్నికలు జరుగుతున్నాయి అని సర్పంచి ఓసి జనరల్ కాగా వార్డు మెంబర్లుగా ఎస్టికు 1, ఎస్సీకు 2, బిసికు 5రిజర్వేషన్ల ప్రకారం మిగిలినవి అన్ని జనరల్ అభ్యర్థులకు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 32పోలింగ్ కేంద్రాలలో ఈ ఎన్నికలను 100 మందికి పైగా సిబ్బందితో పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కావున ఓటర్లు అందరూ జరగనున్న పంచాయతీ ఎన్నికలలో స్వేచ్ఛగా వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వలసదారులు రాకుండా స్మార్ట్ రేషన్‌కార్డు నమోదు

### మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో అక్ర మాలను నిరోధించడానికి ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వలసదారులకు స్మార్ట్ కార్డులు అందజేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించినట్లు ఇప్పటి వరకు కార్డు లబ్ధిదారులు ఖచ్చితంగా వచ్చి బయోమెట్రిక్ వేసి కార్డు తీసుకోవడం జరిగిందని ఇప్పుడు ప్రభుత్వం వలసదారులకు ఇబ్బందులు లేకుండా రాకుండా స్మార్ట్ రేషన్‌కార్డు తీసుకునే అవకాశం కల్పించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన జీవనోపాధికి వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న వలసదారులు రాకుండానే సెల్ ఫోన్ నందు నమోదుచేసే ఓటిపి ద్వారా స్మార్ట్ రేషన్ కార్డు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు వలసదారులు గమనించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోగలరని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వాహకులపై కేసులు నమోదు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దొనకొండ మండలం లోని అనుమానిత ప్రదేశాలలోని బెల్టు షాపులపై దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దొనకొండ మండలంలోని తెల్లపాడు గ్రామంలో సుబ్బరాయుడు అనే వ్యక్తి బెల్టు షాపు నిర్వహణకొరకు ఉంచిన 13మద్యంసీసాలు, అరవెల్లిపాడు గ్రామంలో పాపయ్య అనే వ్యక్తి 15 మద్యం సీసాలు అక్రమం ఉండగా వారిద్దరిపైన కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. గత 11 నెలల కాలంలో బెల్టు షాపులపై దాడులు చేసి సుమారు 120 బెల్టు షాపు కేసులు నమోదు చేసి 121 మంది వ్యక్తుల పై కేసుల ను నమోదు చేయడం జరిగింది. సుమారు 1320 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా బహిరంగప్రదేశాలలో మద్యం తాగుతున్న వ్యక్తులపై దాడులు చేసి 29 కేసులు నమోదు చేయడం జరిగినది.117 మంది ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడము జరిగినది. ఎవరైనా మద్యం షాపుల యజమానులు అక్రమంగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ తెలిపారు. ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు, దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ యూసఫ్ షరీఫ్, దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సాయిబాబా, ఎస్.శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విధేయునికి పట్టం

**మొదటి పేజీ తరువాయి** వ్యక్తమవుతోంది. మండవ జయంతి బాబు స్వగ్రామం మద్దిపాడు మండలం బసవన్నపాలెం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. పార్టీ బలోపేతం కోసం అనేక పదవులు చేపట్టి మండలంలో కష్టపడి పని చేసిన చరిత్ర ఆయనది. ప్రస్తుతం సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సమన్వయకర్తగా పని చేస్తున్నారు. అంత ముందు మద్దిపాడు మండల అధ్యక్షునిగా పని చేసి పార్టీ పెద్దల నుండి మన్ననలు అందుకున్నారు. ఎన్నికల్లో బిఎన్ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. ఈక్రమంలో టిడిపి అధిష్టానం పార్టీకోసం శ్రమించే జయంతిబాబు తత్వాన్ని గుర్తించి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవిని కేటాయించింది. దీంతో మద్దిపాడు మండల పార్టీ క్యాడర్‌లో హర్షం వ్యక్తం అవుతోంది. జయంతి బాబుకు నేతలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవి రావడంపై జయంతి బాబు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అరుదైన గౌరవం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పదవి రావడానికి సహకారం అందించిన ఉమ్మడి జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, కొండేపి ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, టిడిపి ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవీబాధ్యతలు చేపట్టి పదవికి వన్నె తెస్తానని ఈ సందర్భంగా జయంతి బాబు పేర్కొన్నారు.

# పెట్రోల్ బంకులో ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం

**బైకులో పెట్రోల్ పోయించుకొని డబ్బులు ఇవ్వకుండా ఘర్షణ**

**డబ్బులు అడిగినందుకు పెట్రోల్ బంకు సిబ్బంది పై దాడి**

**పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**

**వేటపాలెం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ పై కేసు నమోదు**



బైక్ పెట్రోల్ పోయించుకొని డబ్బులు అడిగినం దుకు మద్యం మత్తులో తనపై దాడికి పాల్పడినట్లు పెట్రోల్ బంక్ ఉద్యోగి మిక్కిలి అజయ్‌కుమార్ వేటపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. బాధి తుని పిర్యాదు మేరకు వేటపాలెం ఎస్సై జనార్దన్ కానిస్టేబుల్ గోపికృష్ణపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జరిగిన ఘటన పై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ ప్రారంభమైంది.పోలీసు ఉన్నతాధి కారులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై నివేదికను ఉన్నతాధికారు లకు పంపనున్నట్లు సమాచారం.

సూర్య ప్రతినిధి బాపట్ల: పోలీస్ విభాగంలో జాతీయ రహదారి లో మొబైల్ విధుల్లో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ గోపికృష్ణ, మద్యం మత్తులో వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారి ప్రక్కన ఉన్న పెట్రోల్ బంకులో వీరంగం సృష్టిం చాడు. ఈ సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. బైకులో పెట్రోల్ పోయించుకొని డబ్బులు ఇవ్వకుండా మద్యం తాను పోలీస్‌నని అహంకారం చూపిస్తూ డబ్బులు అడిగిన బంక్ సిబ్బందిపై దాడి చేశాడు. అంతే కాకుండా అడ్డుకోబోయిన వారిపై కూడా బూతులు తిడుతూ సామగ్రిని ధ్వంసం చేస్తూ బీభత్సం సృష్టించాడు. ఏఆర్ కానిస్టేబుల్ చేసిన వీరంగం అంతా అక్కడే ఉన్నా సీసీ కెమె రాలు రికార్డు అయింది.కాగా ఈ ప్రసంగం అంతా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. బాధ్యతగల పోలీసు అధికారి విధి విరుద్ధంగా ప్రవర్తించడం, చట్టాన్ని ఉల్లంఘించడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సంఘటన కేవలం గోపికృష్ణ వ్యక్తిగత తప్పిదం మాత్రమే కాకుండా, మొత్తం పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేదిగా ఉంది. ప్రజల భద్రతకు ఉండాల్సిన వ్యక్తి భయాన్ని కలిగించడం విచారకరం. ఇటువంటి చర్యలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. అయితే పోలీసు ఉన్నతాధికారులు ఏఆర్ కానిస్టేబుల్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.


**కానిస్టేబుల్ గోపి పై కేసు నమోదు**

కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గోపికృష్ణ

## పర్చూరు నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ

**మొదటి పేజీ తరువాయి** అంకితభావానికి నిదర్శనం అన్నారు. చీరాల నుంచి మోటుపల్లి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రహదారి పూర్తయితే తీరప్రాంత పర్యాటకాభివృద్ధికి, మత్స్యకారుల రవాణాకు, వ్యాపారానికి ఊతమిస్తుందని తెలిపారు. మార్టూరు మండలంలోని కొలలపూడి, వలపర్ల, బొల్లాపల్లి గ్రామాలు, చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, రాజు బంగారు పాలెం, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాల్లో 33 కెవి సబ్‌స్టేషన్లు నిర్మించాలని అభ్యర్థించారు. విద్యుత్ సరఫరా సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పడితే గ్రామీణ విద్యుత్ స్థిరత్వం పెరుగుతుందని ఆయన వివరించారు. ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాల్లో ఆటోనగర్లు ఏర్పాటు చేయాలని కోరారు. యువత ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడి ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. అలాగే మార్టూరు యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ పరిధిలోకి, ఇంకొల్లు చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్ పరిధిలోకి, పర్చూరు, కారంచేడు పోలీస్ స్టేషన్లను కలిపి పర్చూరు సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు.పర్చూరు నియోజకవర్గ పరిధిలో బకింగ్‌హామ్ కాలువను అంతర్గత జలమార్గంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రవాణా, పర్యాటకం, నీటిపారుదల రంగాలకు పెద్ద ఊతమవుతుందని తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలోని ఏపిఐఐసి పార్క్ సమీపంలో చెరువును అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్క్‌కు అనుసంధానించాలని కోరారు. మార్టూరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాలని అభ్యర్థించారు. ప్రస్తుతం నియో జకవర్గంలోని మూడు మండలాలు బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో, మరో మూడు మండలాలు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నందున పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో సుమారు 5 వేల ఎకరాల ఈనాం, ఎస్టేట్ ల్యాండ్స్ సమస్య అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమస్య పరిష్కారానికి అడు గులు పడ్డాయని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే అభ్య ర్థించారు. సుమారు 40 కిలోమీటర్ల డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీక రించి రైతాం గానికి రక్షణ కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి సూచించిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## పొగాకు ఉత్పత్తిదారుల సమైఖ్య రాష్ట్ర డైరెక్టర్‌గా కోమటినేని వీరభద్రరావు



ఒంగోలు,మేజర్‌న్యూస్: పొగాకు ఉత్పత్తిదా రుల సమైఖ్య రాష్ట్ర డైరెక్టర్‌గా కోమటినేని వీరభద్రరావు నియమితులై య్యారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్ర ఛైర్మన్‌గా జయంతి బాబు, డైరెక్టర్లుగా వీరభద్రరావు, జాన్‌లను ప్రభుత్వం నియమించింది. పొగాకు ఉత్పత్తిదా రుల సమైఖ్య రాష్ట్ర డైరెక్టర్‌గా నామినేటెడ్ పదవి రావడంపై వీరభద్రరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మద్దిపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులుగా కోమటినేని వీరభద్రరావు కొనసాగు తున్నారు. రాష్ట్ర స్థాయి పదవి రావడంపై పార్టీ నేతలు వీరభద్రరావుకు అభినందనలు తెలియజేశారు. పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర పెద్దలు, జిల్లా ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ముంపు ప్రాంతాలకు ఊరట



**మొదటి పేజీ తరువాయి** డ్రైన్లలో వర్షపునీరు సాఫీగా బయటకు వెళు తోంది. ఈ భారీ మార్పునకు కారణం స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముందుచూపేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**పూడికతీత పనులతో ఉపశమనం**

పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు నిధుల లభ్యత, సాంకేతిక సమస్య లతో ఆలస్యమవుతోన్న నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పోతురాజు కాలువలో జంగిల్ క్లియరెన్స్, పూడికతీత చేపట్టాలని నగరపాలకసంస్థ అధికా రులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు సమస్యాత్మక ప్రదేశాలను ఎంచుకొని పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ఇందుకు గాను సుమారు రూ. 1.40 కోట్ల నిధులు ఖర్చు చేశారు. నల్లకాలువలో కూడా కొన్ని ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేశారు. పోతురాజుకాలువ పూడికతీత పనులను ఎమ్మెల్యే పలుమార్లు స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఎమ్మెల్యే ముందుచూపుతో వరుసగా భారీ వర్షాలు కురుస్తున్నా నగరంలో నీటమునిగే కాలనీల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యల పట్ల నగర అభివృద్ధికాముకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పది కాలువలకు పైగా అనుసంధానం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలలో రోడ్ల ఎత్తును పెంచి సైడ్ డ్రెయిన్ల ద్వారా మురుగు, వర్షపు నీరు సాఫీగా పారేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగ్యనగర్ నాలుగోలైన్ ఒకటి. అలాగే నగరంలోని దాదాపు పదికి పైగా కాలువలను పోతురాజుకాలువకు అనుసంధానం చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు పోతురాజుకాలువలో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టడం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నగరవాసులకు పెద్ద ఊరటగా కనిపిస్తోంది.

## ముప్పాళ్ళపాడులో కోటి సంతకాల సేకరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ల పాడు గ్రామపంచాయతీలో పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న అసమర్ధ కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాల కార్యక్రమం ద్వారా నిలదీద్దామంటూ ప్రజలకుకనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగము, సర్పంచ్ సానికొమ్మ మధుసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దిరిశనం పిచ్చి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మారక వెంకటరామిరెడ్డి, సర్పంచ్ లింగేశ్వరరావు, దాసళ్లపల్లి సర్పంచ్ రవణయ్య, శ్రీను, కోటగుండ్ల సర్పంచ్ రామకృష్ణ, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, సంతోష్, తురకపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, రమణారెడ్డి, తిరుపతి రెడ్డి, గ్రామాల్లోని మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



## నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నైరుతి బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారడంతో ఈ ప్రభావంతో బుధవారం నిజాంపట్నం మండలంలోని భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో గ్రామాలలోని ఉన్న రోడ్లు, దొంగలు, జలమాయమయ్యాయి. వాయుగుం డం ప్రభావంతో నిజాంపట్నం హార్బర్ లో 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేసినట్లు పోర్టు కన్జర్వేటర్ వెం కట నరసింహమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళరా దని ఎవరైనా పొరపాటున వేటకు వెళ్లి ఉంటే తీరానికి చేరా ల్సిందిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. మత్స్యకారులు అప్ర మత్తంగా ఉండాలని ఆయన కోరారు. నిజాంపట్నం మండ లంలోని 5.2 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్లు అధి కారు లు తెలిపారు. ఈ వర్ష ప్రాంతం వేసిన తమ పం ట లు నేత మునిగే ప్రమాదం ఉందని రైతులు కలత చెందుతు న్నారు.



## శక్తి యాప్, ఫోక్సో చట్టాలపై అవగాహన

రేపల్లె, మేజర్‌న్యూస్: శక్తి యాప్ ఫోక్సో చట్టాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణంలో యస్.యస్.యస్ మున్సిపల్ హైస్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఆపద సంస్థలో శక్తి యాప్‌ను ఉపయోగించాలన్నారు. ఆపద సమ యంలో విద్యార్థినీలు ప్రత్యర్థులను ఆత్మధైర్యంతో ఎదుర్కొనే అంశంపై చైతన్య కలిగించారు. శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవటం, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం ప్రకారం బాలికలపై నేరాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావుకు పదోన్నతి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మునిసిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఆకురాతి రామచంద్రరావు మునిసిపల్ కమీషనర్‌గా పదోన్నతి పొందారు. ఈయన గతంలో తెనాలితో పాటు చిలకలూరిపేట, వినుకొండ లలో ఎక్కువ కాలం శానిటరి ఇన్స్పెక్టర్ గా పనిచేశారు. ఈయన పనిచేసిన ప్రతి మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ అవార్డుతో పాటు, వివిధ రంగాల అవార్డులు పొంది, ప్రజలు, అధికా రులు, రాజకీయ నాయకుల మన్ననలు పొందుకున్నారు. రేపల్లె వచ్చిన అనతి కాలంలోనే శానిటేషన్ మెరుగుపరచ డంలో, సేవా కార్యక్రమాలు జరపటంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తెనాలి, రేపల్లెలలోని మునిసిపల్ ఉద్యోగుల ను వివిద పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్ళటంలో ఈయన ముందు ఉండేవారు. రాష్ట్ర శానిటరి ఇన్స్పెక్టర్ల అసోసియే షన్ లో గత 20 సం.ల నుండి కీలకంగా ఉంటూ, ప్రస్తుతం అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. పదోన్నతి పొందిన రామచంద్రరావు ప్రజాప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని లోతట్టు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూమండల గ్రామ స్థాయి అధికారులు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ, ప్రజలను అప్రమత్తం చేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కార్యాలయం నుండి అందుతున్న వర్ష సూచనలను వెంటనే గ్రామాల వాట్సాప్ గ్రూపులు, దండోరా ద్వారా ప్రజలకు చేరవేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని చూడాలన్నారు. రైతులు, వృద్ధులు, చిన్నపిల్లలు, పశువులు వర్ష ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మట్టి మిద్దెలలో నివసించే వారు సురక్షిత ప్రాం తాలకు వెళ్లాలని సూచించారు. మత్స్యకారులకు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే తాహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు 0918712 655924 పోలీస్ శాఖ డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు.

## వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన శిక్షణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ బాపట్ల వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) గుంటూరు వారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పద్ధతులపై బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా నిజాంపట్నం మండల రైతులను తీసుకువెళ్లి ఆగ్రో ప్రోసెసింగ్ పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్లు ఎల్. ఏడుకొండలు మాట్లాడుతూ రైతులు వేసిన పంటలు వరి, అపరాలు, పసుపు, మొదలకు పంటలకు గిట్టుబాటు ధర, పంటలు అమ్ముకునే పద్ధతు లపై అధిక లాభాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన శిక్షణ కేంద్రంలో అక్కడ ఉన్న వరి కోత అనంతరం ఉపయోగించే పరికరాలు మినీ రైస్ మిల్, వరి పిండి మిషన్, మినుములు గుళ్ళు తీసే మిషన్, దాల్ మిల్, వరిపిండి, మొదలగు పరికరాలు గురించి వాటి ఉపయోగం గురించి రైతులకు ప్రాక్టికల్ గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు మరియు అధికారులు డాక్టర్ ఏడుకొండలు, వి వాసుదేవరావు, రేపల్లె ఏడి లక్ష్మి, అగ్రికల్చర్ ఇంజనీర్లు, మరియు నిజాంపట్నం, నగరం, ఏవోలు విజయరాజు, సురేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పండ్ల తోటలకు ప్రాధాన్యం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం చేపట్టే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోందని ఎంపీడీవో వి.సంజీవరావు అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టే పలు పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఉపాధి హామీ పథకంలో ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడంతో పాటు పెంపకం బాధ్యతలు నిర్వహించే వారికి ఆర్థిక సాయం లభిస్తుందన్నారు. మామిడి, జామ, నిమ్మ, సీతాఫలం, బత్తాయి తోటల పెంపకానికి సన్న, చిన్నకారు రైతులు, 5 ఎకరాల లోపు భూమి కలిగినవారు అర్హులని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పుల్లలచెరువు మండల పరిధిలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకం జోరుగా సాగుతోంది. మండలంలోని 250 మంది రైతులకు గాను 1127 ఎకరాలపై నిమ్మ, మామిడి, బత్తాయి, తైవాన్ జామ, సీతాఫలం తోటల అంచనా వేశారు. వీటిలో 777 ఎకరాలకు మంజూరు లభించగా, ఇప్పటివరకు 250 ఎకరాల్లో రైతులు మొక్కలు నాటారు అని ఏపీఓ పల్లెపోగు మోషే తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు మొక్కలు అందజేస్తూ, పండ్ల తోటల ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.

## కలెక్టరేట్లో ఎస్.ఆర్.శంకరన్ జయంతి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్.ఆర్ .శంకరన్ ను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్.ఆర్. శంకరన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఆర్. శంకరన్ ఎంతోమంది అధికారులకు మార్గదర్శకుడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



## చేపలు పెంచి పట్టుకొనుటకు బహిరంగ వేలం

అద్దంకి, మేజర్‌న్యూస్: ధర్మవరం గ్రామంలో చిన్న చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొను హక్కుకు సంబంధించి బహిరంగ వేలం పాట బుధ వారం జరిగింది. చీరాల డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభుత్వ మద్దతు ధరను 7 లక్షలుగా నిర్ణయించారు. 1.50 లక్షలు ధరావత్తు చెల్లించి ఐదు గురు పాటలో పాల్గొన్నారు. వారిలో కలవకూ రుకు చెందిన తన్నీరు చిరం జీవి 10 లక్షలకు హెచ్చు పాట పాడి పాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ చావల కళ్యాణి, ఎంపీడీవో బి వరూధిని, ఇన్చార్జ్ ఉప ఎంపీడీవో మస్తాన్ వలి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పల్లా నాగేశ్వర రావు, గ్రామ పెద్దలు చాగంటి రాజేం ద్రప్రసాద్ చౌదరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్య బోధన అందించడం అభినందనీయమని కొల్లూరు ఎస్సై జానకి అమరవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్లూరు లోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్ అధ్యక్షత వహిం చారు. ఎస్సై అమరవర్ధన్ మాట్లాడుతూ విద్యతోపాటు అన్ని రంగాల్లో విద్యా ర్థులు రాణించాలని, అంతేకాకుండా చిన్ననాటి నుండే విద్యార్థులు సిగరెట్టు, ఇతర అలవాటులు చేసుకోకుండా ఉంటే మనం అనుకున్న స్థాయికి ఎదగ వచ్చన్నారు. ఇంకా మరికొన్ని అంశాలపై ఆయన విద్యార్థులకు పలు సూచన లు సలహాలు ఇచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కెఎస్ఎస్ సభ్యులు పార్టీ బలోపేతానికి పాటుపడాలి


కనిగిరి, మేజర్‌న్యూస్: కుటుంబ సాధికార సారధులు టీడీపి బలోపేతానికి పాటుపడాలని పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 11వ వార్డు కెఎస్ఎస్ సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ వార్డులో తమకు కేటాయించిన వారి సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కెఎస్ఎస్ ఇంచార్జ్ షేక్ షరీఫ్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, బీసి సెల్ అధ్యక్షులు పెన్నా వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జి షేక్ రహిమాన్, వార్డు అధ్యక్షులు ఇస్మాయిల్, వార్డు కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ భూసమస్యలపై నేడు ప్రత్యేక శిబిరం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక వెబ్ ల్యాండ్ పునరుద్ధరణకు రెవెన్యూ పరిధిలోని డిస్ప్యూట్ రిజిస్టర్ నందు నమోదైన రైతుల భూసమస్యలు పరిష్కరించడానికి ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం ఉదయం పదిగంటలకు రేగులచెలక సచివాలయం వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ డిస్ప్యూట్ రిజిస్టర్ నందు నమోదైన భూముల యజమానులు రైతులు పట్టాదారులు తమ భూములకు సంభందించి ఆధారాలను రేగులచెలక గ్రామ సచివాలయంలో రెవెన్యూ అధికారుల బృందానికి సమర్పించాలని రైతుల డాక్యుమెంట్లు పరిశీలించి సమగ్ర నివేదికను జిల్లా సంయుక్త కలెక్టర్ వారికి పంపబడునని రేగులచెలక రెవెన్యూ పరిధిలో రైతులు పట్టాదారులు రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి సహకరించగలరని తహశీల్దార్ హుస్సేన్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





# ప్రజలకు అందుబాటులో ఉండండి

## వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

## వీడియో కాల్‌లో ఎమ్మెల్యే దామచర్ల మున్సిపల్ అధికారులు, పార్టీ నేతలకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ యంత్రాంగం చూసుకోవాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ జూమ్ వీడియో కాల్‌లో ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఒంగోలు కార్పొరేషన్ అధికారులు, పార్టీ నాయకులతో జూమ్ వీడియో కాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ అధికారులు, పార్టీ నాయకులకు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు వహించాలని కోరారు. ప్రజలు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా పిల్లలను, పశువుల కాపులను, రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ తీగల వద్ద ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా ఒంగోలు నగరంలో పోతురాజు కాలవ వెంబటి నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మీకు సమస్య వచ్చిన పార్టీ కార్యాలయంలో ప్రతినిధులు గాని లేక మున్సిపల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. గతంలో జరిగిన చేదు అనుభవాల రీత్యా ముందుగాన్నే పోతురాజు కాలువ పూడిక తియ్యడం వల్ల చాలా సమస్య తగ్గిందని గుర్తుచేశారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్యాలయాలలో ఎమర్జెన్సీ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారని, ఏదైనా సహాయం కావాలంటే మున్సిపల్ కార్యాలయాలలో సిబ్బందికి తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుండి ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి కూడా తీసుకురావాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ జూమ్ కాల్‌లో కమిషనర్ వెంకటేశ్వరరావు, మేయర్ సుజాత, క్లస్టర్ కన్వినర్లు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 24న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 24వ తేదీన ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలు నగరంలోని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11.30కు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 3 గంటలకు తాళ్ళూరు మండలం, సోమవరప్పాడు గ్రామంలోని శ్రీ గుంటిగంగమ్మ దేవత దేవస్థానం వద్ద చైర్మన్ కొసనా గురుబ్రహ్మం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అన్నదాన సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో అండర్-13 బాల బాలికల రాష్ట్రస్థాయి క్వాలిఫైయింగ్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈనెల 24 నుంచి 27 వరకు అండర్-13 బాల బాలికల రాష్ట్రస్థాయి క్వాలిఫైయింగ్ పోటీలు జరుగుతాయని అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.విజయ్‌కృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రఘుబాబులు తెలిపారు. అలాగే మెయిన్ డ్రా పోటీలు 25 నుంచి జరుగుతాయని ఆసక్తిగల బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ వివరాలతో లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ 9398260109 నెంబర్‌కు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# అధికారులంతా అందుబాటులో ఉండాలి

- భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దు
- మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



రేపల్లె, మేజర్‌న్యూస్: నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దన్నారు. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అవసరంలేకుండా బయటకు వెళ్లకూడదని సూచించారు.

### మత్స్యకారులకు హెచ్చరిక

వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో మరియు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. వచ్చే రెండు, మూడు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి అని మంత్రి చెప్పారు. ప్రజలు చెట్ల క్రింద, పెద్ద హోర్డింగ్స్ వద్ద నిలబడి ఉండరాదన్నారు. పాడుబడిన భవనాలు, విద్యుత్ తీగలు, చెట్లు దగ్గర ఉండకుండా జాగ్రత్తపడాలని సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, నదులు, నీటి గుంటల వద్దకు వెళ్లరాదు. రోడ్లపై నీరు ప్రవహిస్తున్నప్పుడు బైక్‌లు లేదా కార్లతో దాటరాదని హెచ్చరించారు.

### అధికారులకు ఆదేశాలు

వర్షాల నేపథ్యంలో అన్ని రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, వాగులు పొంగిపోవడం వంటి ఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది, కానీ ప్రజల సహకారం అత్యవసరం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.




# తీర ప్రాంతాల్లో కలెక్టర్ రాజాబాబు సుడిగాలి పర్యటన

## భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి - మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదు

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - తుపాను ప్రభావిత ప్రాంతాలను నిత్యం పర్యవేక్షించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండటంతో పాటు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో బుధవారం తీర ప్రాంత మండలాలైన కొత్తపట్నం మత్స్యకార గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వం యంత్రాంగం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు మత్స్యకారులను అప్రమత్తం చేశారు. మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని తెలిపారు. ఈతముక్కల, పల్లెపాలెంను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని కోరారు. తుఫాన్ రక్షిత భవనాన్ని సందర్శించి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను తుఫాన్ రక్షిత భవనానికి తరలించినప్పుడు చేపట్టవలసిన ఏర్పాట్లపై ఆదేశాలిచ్చారు. కొత్తపట్నం బీచ్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. ఈ రాత్రికి వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అలాగే 50 నుండి 60 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున, అత్యవసర పరిస్థితుల్లో సూచనలు చేసిన వెంటనే ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ, చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డీపీఓ వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, ఆర్. డబ్ల్యూఎస్ఎస్ఈ బాలశంకరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్‌కుమార్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# అందుబాటులో ప్రత్యేక బృందాలు: ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ చర్యలు చేపట్టేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని, 24 గంటలకు అందు బాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద ప్రమాద సూచన ప్రాంతాల్లో పికెట్స్ ఏర్పాటు చేయాలని, రాత్రి పూట కూడా నిరంతర గస్తీ నిర్వహించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. వరదల తీవ్రత, నష్టం, రహదారుల్లో ఏర్పడిన చీలికలు, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాలు సహాయక చర్యల స్థితిని అంచనా వేయడానికి అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సేవలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలను గుర్తించి ప్రజల భద్రత కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల నుండి సమన్వయంతో కూడిన సహాయం, తరలింపు చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ, మత్స్య, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, నీటిపారుదల, విద్యుత్ ఇతర సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం కొనసాగించాలి. ఈదురు గాలులు లేదా వర్షాల కారణంగా రహదారులపై చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిన సందర్భాల్లో వెంటనే సమాచారం అందించి, వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగ కుండా చూడాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీస్ అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

# అయ్యప్ప స్వామి కృపవల్లే సద్ది కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతోనే గత 21 సంవత్సరాలుగా చద్ది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా శ్రీ పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మాలదారులకు చద్ది కార్యక్రమాన్ని అన్నం సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. మొదటిగా అన్నం సతీష్ ప్రభాకర్ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పడి వెలిగించి చది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ చద్ది కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నప్పటికీ ఎందరో కృషి ఈ కార్యక్రమంలో ఉందన్నారు. ఆర్థికపరంగా తాను చూసుకుంటున్నప్పటికీ తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు చద్ది కార్యక్రమం ప్రతిరోజు ముగిసే అంతవరకు ఎందరో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వామివారి సేవలో లీనం అవుతున్నారు అన్నారు. వారందరి సహకారంతో గత 21 సంవత్సరాలుగా ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మాలధారులకు చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని చెప్పారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉన్నంతకాలం తాను విజయవంతంగా చద్ది కార్యక్రమాన్ని కొనసాగిస్తానని వివరించారు. 41 రోజులపాటు చద్ది కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చది కార్యక్రమంలో సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బుర్లె రామ సుబ్బారావు, గురు స్వామి సుబ్బారావు, బిజెపి మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ బాధ్యులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో ఆదుకున్న తహసీల్దార్ వాసుదేవరావు

పామూరు, మేజర్‌న్యూస్: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని అంకాలమ్మ వీధిలోని ఏకలవ్య నగర్ ఎస్టి కాలనీలోని రెండు పూరిగుడిసెల్లో నీరు కమ్మడంతో కుటుంబాలు కష్టంలో పడ్డాయి. విషయం తెలుసుకున్న తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆ ప్రాంతానికి చేరుకొని రెండు కుటుంబాలను సురక్షితంగా ఉంచేందుకు ప్రభుత్వ పాఠశాలలో వసతి ఏర్పాటు చేసి భోజనం అందించారు. ఆ ప్రాంత వాసులు తాహసిల్దార్ వాసుదేవరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ టి.అజయ్ కుమార్, వీఆర్వోలు శ్రీనివాసులు, మనోజ్, సరస్వతి, శ్రీను పాల్గొన్నారు.



## మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ పర్యటన విజయవంతం

బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు బాపట్ల పల్నాడు జిల్లాలలోని మాజీ సైనికుల సమస్యలపై మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అందుతున్న సంక్షేమం పైన తెలుసుకుంటూ గుంటూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క స్టేట్ కమిటీ చేసిన పర్యటన విజయవంతం అయినట్లు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బుధవారం తెలిపారు. తన పర్యటనలో మాజీ సైనికుల వెల్ఫేర్ కార్యాలయాన్ని,వైద్యశాల %వఎష్ట్రం%పాలి క్లినిక్ ను సందర్శించినట్లు ఆయన తెలిపారు. గుంటూరు జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల మాజీ సైనికులకు అందిస్తున్న సేవలను అద్భుతంగా ఉందని కొనియాడారు ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ శివకుమార్ అన్నే రామారావు సుంకర శేషగిరిరావు బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నజీర్ అహ్మద్ పొన్నూరు అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ మాజీ సైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శక్తి టీం ద్వారా అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో చీరాల పట్టణంలోని ఎన్ ఆర్ పి యం స్కూల్ విద్యార్థులతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని వన్ టౌన్ సిఐతో కలిసి చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ.హరి బాబు , కానిస్టేబుల్ కే.సుబ్బారావు, పిసి,సునీత, ధనలక్ష్మి నిర్వహి ంచడం జరిగించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ సుబ్బారావు, శక్తి బృందం ఎస్సై ఏ. హరిబాబు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుం టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసి కే. సుబ్బారావు, స్కూలు హెడ్మాస్టర్ సాల్మన్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సచివాలయాలు సందర్శించిన ఎంపిడిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె, కోవిలంపాడు గ్రామసచివాలయాలను బుధవారం యంపీడిఓ వి.ప్రతాప్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంల పరిధిలో ప్రభుత్వసేవలు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కూలీల ఈకెవైసి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధికూలీల ఈకెవైసి మీద కూలీలకు అవగాహన కల్పించి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా సచివాలయంల పరిధిలో ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుబ్బారావు, సచివాలయ, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అద్దంకి నియోజకవర్గం సరిహద్దులను సిద్ధం చేయాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నుంచి అద్దంకి ని ప్రకాశం జిల్లాలో మిలితం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి సి ఎల్ ఎ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, కార్యదర్శి జె.వెంకట మురళి చెప్పారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి సి.సి.ఎల్.ఏ. ముఖ్య కార్యదర్శి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హాజరయ్యారు. అద్దంకి ప్రాంతం సరిహద్దులు నిర్ణయిస్తూ సమగ్ర నివేదికను రెండు రోజుల్లో పంపాలని సిసిఎల్ఏ ముఖ్య కార్యదర్శి సూచించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా సరిహద్దులు, అద్దంకి ని విడదీసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. అద్దంకి ని విడదీస్తే బాపట్ల జిల్లా సరిహద్దులు, తదితర వివరాలపై సమగ్ర నివేదికను పంపాలన్నారు. ఈనెల 26వ తేదీ వరకు బాపట్ల జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. అతి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రాజెక్టుల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలన్నారు. తదుపరి న్యాయం జరిగిన అంశాలపై అర్జీదారుడికి లిఖిత పూర్వకంగా ధ్రువీకరణ పత్రం ఇవ్వాలన్నారు. గృహాల లేఅవుట్ లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అందరికీ ఇల్లు విధానంలో అర్హులైన వారికి కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, కలెక్టరేట్ పరిపాలన విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు ఉన్నాయని విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన గృహాలలో నివసించేవారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలపాటు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08643220226 ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే సంప్రదించవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారీ వర్షాల కారణంగా మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని, వెళ్లినవారు తిరిగి రావాలని కలెక్టర్ తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనంమీద ప్రయాణిస్తున్న యువకుడిని వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం ఓలేరు వద్ద చోటు చేసుకుంది. భట్టిప్రోలు ఎస్ ఐ ఎం. శివయ్య కథనం ప్రకారం రేపల్లె మండలం,బేతపూడి గ్రామానికి చెందిన ఆలూరి మహేష్ బాబు(28)మంగళవారం రాత్రి అమృతలూరు గ్రామం లో తన మోటర్ సైకిల్ పై బయలుదేరి 216 జాతీయ రహదారి పై బేతపూడి గ్రామం వెళుతున్నాడు. మార్గమధ్యంలో గల ఓలేరు శివారు ఎన్ హెచ్-216 సమీపంలో షేరు శ్రీనివాసరావు ప్లాట్లు ఎదురుగా రాత్రి సుమారు గం 7.30 ల సమయంలో గుర్తుతెలియని వాహనం డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా వచ్చి మృతుడి ని ఢీకొనటంవలన బలమైన గాయాలు కావటంతో మహేష్ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఆలూరి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేర శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శివయ్య తెలిపారు.

## తుఫాను ప్రభావం మండలంలో విస్తారంగా వర్షాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తీవ్రవాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా మండలంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. చిత్తకార్తె కావడం అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి తుఫాను ప్రభావంతో సోమవారం నుండి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం వ్యవసాయ పనులకు వరి,కంది పంటలకు ఉపయోగకరంగా ఉంటున్నట్లు మండలంలోని అన్నిగ్రామాల పరిధిలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఈ సందర్భంగా మండలస్థాయి అధికారులు తీవ్రతుఫాను ప్రభావం రానున్న రెండు రోజులు మరింత అధికంగా ఉండి భారీవర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని మండల ప్రజలను అధికారులు కోరారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# తుపాను హెచ్చరికలతో అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ శాఖ, ప్రకాశం జిల్లాకు తుపాన్ హెచ్చరిక జారీ చేసిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు చీమకుర్తి తహశీల్దారు కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో తహశీల్దార్ ఆర్. బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ తుపాన్ సందర్భంగా అధిక వర్షాలు కురుస్తున్నందున అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనానికి అసౌకర్యం లేకుండా చేయుటకు చర్యలు తీసుకోనవలేనని దానిలో భాగంగా భారీ వృక్షాలు నేల కొరిగిన వాటిని వెంటనే తొలగించు ఏర్పాట్లు చేయవలెనని విద్యుత్ సరఫరా చేయుటలో జాగ్రతలు తీసుకొనుట గ్రామాలలో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అదే విధంగా గ్రామాలలో ఏమైనా నివాస గృహాలు కూలిపోయే స్థితిలో ఉంటే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి భోజన సదుపాయాలు విషయంలో చర్యలు తీసు కొనుటకు సమావేశంలో తహసీల్దార్ బ్రహ్మయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కే.రాఘవేంద్ర, మండల విద్యాశాఖ అధికారులు శివాజీ నరసింహారావు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శాంతిప్రియ, విద్యుత్‌శాఖ, పోలీసుశాఖ, ఐసిడిఎస్, హౌసింగ్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాగు ఉధృతిని లెక్కచేయని బ్రహ్మయ్య

**- వృద్ధురాలికి జీవదాతగా నిలిచిన ఎంపిడిఓ -**



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బోడవాడ గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకున్న సంఘటన మానవత్వానికి నిదర్శనంగా ఎంపీడీవో బ్రహ్మయ్య నిలిచారు. వృద్ధురాలు బోడవాడ నుంచి పామూరు వెళ్లి తిరిగి పామూరు నుంచి ఇంటికి వస్తున్న తరుణంలో బోడవాడ గ్రామ సమీపంలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఏం చేయాలో పాలు పోక దీన స్థితిలో ఉంది. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన బ్రహ్మయ్యకు సమాచారాన్ని చేరవేశారు. రంగంలో దిగిన ఎంపీడీవో భారీ వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా 65 ఏళ్ల వృద్ధురాలు అటు వైపున ఇరుక్కుపోయి ప్రాణభయంతో తల్లడిల్లుతుండగా ఎంపిడిఓ ఎల్.బ్రహ్మయ్య వృద్ధురాలని వాగు దాటించారు. ప్రజా సేవనే ధర్మమని భావించిన ఆయన ప్రాణాలను పణంగా పెట్టి వాగులోకి దిగి ఆ వృద్ధురాలిని భద్రంగా వాగు దాటించి బయటకు చేర్చారు. ఆయనతో పాటు పంచాయతీ సెక్రటరీ ఓ.లక్ష్మి, వీఆర్వో రఫీ, వెల్ఫేర్ అసిస్టెంట్ గోపీకృష్ణ, టీడీపీ బూత్ ఇంచార్జ్ డి.మల్లికార్జున సహకరించారు.

## కాపు సంఘాలకు అభినందనలు

### దళిత నేత నీలం నాగేంద్రరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన బలిజ కులస్తుడు తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసులో కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి కమ్మని పరిహారం ఇచ్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం మెదలు వంచి చారిత్రాత్మక నష్టపరిహారం వచ్చేలా చేసిన కాపు సంఘాలకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్ని కులాలు ఓట్లు వేశారని, ఇకపై రాష్ట్రంలో జరిగే అన్ని హత్య కేసుల్లోనూ కుల ప్రస్తావన లేకుండా ఇలాంటి నష్టపరిహారమే ఇవ్వాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

## స్వాములకు అన్నదానం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం గ్రామంలో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప, శివ స్వాములకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగన్నపాలెం పిఏసిఎస్ త్రి మ్యాన్ కమిటీ సభ్యులు మండలపు పూర్ణ చంద్రరావు అన్నదానాన్ని నిర్వహించారు. శంకరాపురంలో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో మాల ధారణ చేసిన స్వాములు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా అయ్యప్ప స్వామికి అభిషేకం, పూజలు నిర్వహించారు. స్వామివారికి గురు స్వాములు మేడికొండ శంకర్‌రావు, చిన్న స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

## రామచంద్రకోటలో వైసిపి కోటి సంతకాల సేకరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాల వైఎస్ఆర్సిపి మండల పార్టీ కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గుండారెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల మండలంలోని రామచంద్రకోట గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజాఉద్యమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వైస్సార్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాల మండలం, రామచంద్రకోట గ్రామం కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి సత్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, దర్శి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలదండ మరియు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించిన వైఎస్సార్సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తెల్ల మేకల గాంధీ, కార్యదర్శి శేషాద్రి. ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి జిల్లా బి.సి. సెల్ కార్యవర్గంలో పదవులు రావడానికి సహకరించినందుకు సంతనూతలపాడు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తెల్ల మేకల గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి చంద్ర , పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ద్రోణాదుల శ్రీనివాసరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన సురేష్, గుమ్మడిదల శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ చేతల యేగయ్య, మేకల నాగయ్య, మేకల శివ రామకృష్ణ, బొడ్డు రామారావు, వేమ బ్రహ్మయ్య, తాళ్లూరి నాగార్జున, చెన్నుబోయిన కృష్ణ , బొడ్డు కార్తీక్, తలారి చంద్రశేఖర్, బిసి సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లగల్లులో పడకేసిన పారిశుద్ధ్యం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉల్లగల్లులో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలో సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డు మీద చేరి తటాకము తలపిస్తున్నాయి. రోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరైన డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై చేరి పోయే మార్గం లేక నీరు నిల్వ ఉంటుంది. గ్రామంలోని టవర్ బజార్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారు. మీరు నిల్వ ఉండే దుర్వాసన వస్తుందని ప్రజలు అంటున్నారు. అసలే వర్షాకాలం ఆపై నీరు నిలవడం వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజల ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపైని రు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న (అండర్ -17 కేటగిరీ) గీతిక, మిరియం, యు.మౌర్య చంద్ర సిద్ధార్థ, అరఫత్ బాషా, అబ్దుల్ కపిల్, సిల్మా రెడ్డి, (10వ తరగతి), అండర్ -14 విభాగంనందు మహమ్మద్ ఖాసిం, కాశీం వలి, వినీల (9వ తరగతి) అను బాల, బాలికలు 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్' వారి ఆధ్వర్యంలో మార్కాపూర్ డివిజన్ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభకనబరిచి జిల్లా స్థాయి వాలీ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు 9 మంది బాల బాలికలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈఎంపిక కార్యక్రమం ఈ నెల 21వ తేదీన (డివిజన్ లెవెల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ మార్కాపురం క్రీడా ప్రాంగణం నందు వాలీబాల్ కమిటీ వారి పర్యవేక్షణలో వాలీ బాల్ ఎంపిక కార్యక్రమం నిర్వహించి ప్రతిభను బట్టి ఎంపిక చేశారు.

**జిల్లా స్థాయి వేదిక**

జిల్లా స్థాయి వాలీ బాల్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 23 తేదీన ప్రకాశం జిల్లా, కొత్త పట్నం మండలం, ఈత ముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందన కార్యక్రమంలో హెచ్.ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్. రామానాయక్, జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎన్.అనసూయ దేవి, షేక్.రహమత్, టి.వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి.పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె.శిరీష రాణి, షేక్ మహబూబ్ బీ, ఎం.కె.మహాదేవి, కె. ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రామా దేవి , కె. ప్రసాద్ (ఆర్ట్), ఎం. అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌ను, షేక్.ఆయూబ్‌ను, సి హెచ్ బాల కుమార్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.